


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 24-07-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 269 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశాఖ స్టీల్ ప్లాంట్
# అమ్మకం ఆపండి

- ఏళ్ళ పోరాటాలు, 32 మంది ఆత్మబలిదానాలవలన స్టీల్ ప్లాంట్ ఏర్పడింది
- ఆంధ్రుల మనోభావాలతో ముడిపడి ఉంది - స్టీల్ నాణ్యతలో అంతర్జాతీయంగా పోటీలో ఉంది
- ఢిల్లీలో ఉక్కు కార్మిక సంఘాల నేతలతో కలిసి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో ఎంపీ విజయసాయి రెడ్డి భేటీ



న్యూఢిల్లీ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్(ఆర్ఐఎన్ఎల్) ను విక్రయించే ఆలోచనను ఉపసంహరించుకోవాలని వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయ సాయి రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఉక్కు కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆయన ఆర్థిక మంత్రితో భేటీ జరిపారు. అనేక ఏళ్ళ పోరాటాలు, 32 మంది ఆత్మబలిదానాల అనంతరం 1966లో విశాఖ ఉక్కు పరిశ్రమ ఆవిర్భవించి ఆంధ్రుల చిరకాల కల నెరవేరింది. ఈ పరిశ్రమ ఆంధ్రుల మనోభావాలతో ముడిపడి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలలో నవరత్నగా నిలిచిన విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్‌కే ఆభరణం వంటిది. 35 వేల మంది ఉద్యోగులు, కార్మికులతో పాటు లక్షకుపైగా కుటుంబాలు

తరువాయి 2లో..

# ఏపీలో ఆగస్టు 16 నుంచి పాఠశాలల పునఃప్రారంభం

### పాఠశాలల అభివృద్ధిపై గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు

### విద్యాశాఖలో నాడు-నేడుపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: విద్యాశాఖకు సంబంధించిన నాడు-నేడు కార్యక్రమంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఆగస్టు 16 నుంచి పాఠశాలల పునఃప్రారంభం చేయాలని.. అప్పుడే మొదటి విడత నాడు-నేడు పనులను ప్రజలకు అంకితం చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. “నాడు-నేడు పనుల్లో అవినీతికి తావుండకూడదు. పిల్లల కోసం నాడు-నేడుతో మంచి కార్యక్రమం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధిపై గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. నాడు-నేడు పనులపై చిన్న వివాదం కూడా రాకూడదు” అని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభించిననాడే రెండో విడత నాడు-నేడు పనులకు శ్రీకారం చుట్టడమే కాక.. నూతన విద్యా విధానం గురించి ప్రభుత్వం సమగ్రంగా వివరిస్తుందని సీఎం జగన్ తెలిపారు.

**సీఎం వైఎస్ జగన్ కీలక ఆదేశాలు..**

ఆగస్టు 16 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

తరువాయి 2లో..

## ఏపీలో ఇంటర్ సెకండియర్ ఫలితాలు విడుదల




అమరావతి: ఇంటర్మీడియెట్ సెకండియర్ ఫలితాలు శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫలితాలను విడుదల చేశారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పూర్తయినప్పటికీ.. కరోనా కారణంతో థియరీ పరీక్షలు షెడ్యూల్ (మే 5

తరువాయి 2లో..

# సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం

### - సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం ఏపి

### - రైతుల భాగస్వామ్యంతో పారదర్శకమైన సహకార వ్యవస్థ - మంత్రి కన్నబాబు



విజయవాడ : సామాజిక న్యాయం అమలు చేస్తూ అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సీఎం జగన్ జనరంజకంగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రోసెసింగ్ శాఖల మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు. శుక్రవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలోకృష్ణా జిల్లా డిసిసిబి నూతన పాలక వర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సామజిక న్యాయం అమలవుతోందనటానికి ఈ డిసిసిబి నూతన పాలకవర్గం ఎన్నిక నిదర్శనమన్నారు .

అన్ని సామాజిక వర్గాలకు సమకాలీన న్యాయం మన సీఎం జగన్ ద్యేయమని ఆ విధంగా అన్ని సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. అవినీతి రహిత బ్యాంకింగ్ వ్యవహారాలు , నాణ్యమైన సేవలను అందించే లక్ష్యంతో ముందుకు

తరువాయి 2లో..




విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ని ఢిల్లీలో ఆయన నివాసంలో ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు మార్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంధర్భంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 2,3 తేదీలలో జరగబోయే ధర్నా కార్యాచరణ పై చర్చించారు.



తెలుగు ప్రజల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసిన భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ని శుక్రవారం ఢిల్లీలోని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా, రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో మాట్లాడటం జరిగింది. అనంతరం, ఇటీవలే మరణించిన ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిలకం రామచంద్రా రెడ్డి కార్యదక్షతను ఇనుమడింపజేస్తూ వ్రాయిస్తున్న పుస్తక ఆవిష్కరణను, వారి చేతుల మీదుగా చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పి వీ ఎన్ మాధవ్ పాల్గొన్నారు.

# సమగ్ర భూ సర్వే సమర్థవంతంగా అమలు చేయండి



అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష (సమగ్ర భూ సర్వే) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ముగ్గురు మంత్రులతో కూడిన కమిటీ నేడు భేటీ అయింది. సచివాలయం మూడవ బ్లాక్ మొదటి అంతస్తులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన సమావేశానికి డిప్యుటీ సీఎం (రెవెన్యూ) ధర్మాన కృష్ణదాస్, మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఆధ్వర్యంలో సభ్య కార్యదర్శి మంత్రి పెద్దిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి ఉషారాణి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్, తదితర అధికారులు హాజరయ్యారు.

సమగ్ర భూ సర్వే మరింత ఉధృతంగా, సమర్థవంతంగా అమలు, పురోగతిపై మంత్రుల కమిటీ వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించనుంది. సర్వే పురోగతితో పాటు ఏమైనా సమస్యలుంటే సమీక్షించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునే బాధ్యతను ఇప్పటికే ఈ మంత్రుల కమిటీకి అప్పగించారు. పురోగతితో పాటు తీసుకున్న చర్యలపై ఎప్పటికప్పుడు కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.



# దేశ హితం కార్మిక సంక్షేమమే బి.యం.యస్ ధ్యేయం



విశాఖపట్నం : బీ.ఎం.ఎస్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేవల్ డాకి యార్డ్ విజయ నగర గేట్ వద్ద బీ.ఎం.ఎస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవవేడుకలలు ను శుక్రవారం జరుపుకుంటున్న ఈ.యన్. సి మజ్దూర్ సంఘ్ నాయకులు కార్యర్తలు. బీ ఎం ఎస్ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఆర్ ఎస్సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ బి యం యస్ కు ఇతర కార్మిక సంఘాలకు వత్యాసం ఉందన్నారు.

దేశ హితం కార్మిక సంక్షేమమే పరమావధి గా బి యం యస్ కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం సాగిస్తుందన్నారు. ప్రభుత్వ పరిశ్రమల ప్రవేటికరణను వ్యతిరేకిస్తున్నామన్నారు.

జెసిఎం థర్డ్ లెవల్ మెంబర్ ఈ యన్ సిమజ్దూర్ సంఘ్ ప్రధాకార్యదర్శి పుట్టా విద్యా సాగర్ మాట్లాడుతూ ఆయుధ కర్మాగారాలను ప్రైవేటికరించాలన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరియైనది కాద న్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ పోరాదు తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రసిడెంట్ పైల దేముడు నాయుడు కోశాదికారి పి.సురేష్ రాజేష్ లక్ష్మణ్ రాజు సూర్య నారాయణ తదతరులు పాల్గొ న్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపండి

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్పై ఆధారపడి జీవనోపాధిని కొనసాగిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ కారణంగానే విశాఖపట్నం నగరం మహా నగరంగా విస్తరించి రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన నగరంగా భాసిల్లుతోందని విజయసాయి రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవల దేశంలో కరోనా మహమ్మారి విలయ తాండవం సృష్టించిన సమయంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ద్వారా దేశంలోని అనేక ప్రాంతాలకు లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ను రైళ్ళ ద్వారా తరలించి లక్షలాది మంది ప్రాణాలను నిలబెట్టిన విషయాన్ని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి అయ్యే స్టీల్ నాణ్యతలో ప్రపంచస్థాయి సంస్థలకు పోటీ ఇస్తుంది. అలాంటి సంస్థ కేవలం సొంతంగా గనులు లేకపోయినందునే నష్టాలను చవిచూడాల్సి వస్తోందని అన్నారు. కేవలం ఇనుప ఖనిజాన్ని మార్కెట్ రేటుకు కొనుగోలు చేయడం కోసమే ఆర్ఐఎన్ఎల్ ఏటా 300 కోట్ల రూపాయలను అదనంగా భరించాల్సి వస్తోంది.

ఈ పరిస్థితుల దృష్ట్యా ఆర్ఐఎన్ఎల్కు సొంత గనులు కేటాయించి, అప్పులను ఈక్విటీ కింద మారిస్తే అతి తక్కువ కాలంలోనే విశాఖ ఉక్కు తిరిగి లాభాల బాట పడుతుంది. తద్వారా ఆ లాభాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి భారీగా డివిడెండ్లు చెల్లిస్తుందని ఆర్థిక మంత్రికి ఆయన సమర్పించిన వినతి పత్రంలో వివరించారు.



గురుపౌర్ణమి సందర్భంగా సీతమ్మదార సాయిబాబా ఆలయంలో అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం బాబా కు విశేష అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పార్టీలు కాదు ఫ్యాక్టరీ ని కాపాడుకుందాం

## - రైతు సదస్సు కరపత్రాలు విడుదల చేసిన అఖిలపక్షం



విజయనగరం : ఉత్తరాంధ్ర లో ఎంతో కీలకమైన భీమసింగి సుగరఫ్యాక్టరీ నీ కాపాడుకోవడానికి నాయకులు,రైతులు పార్టీలు రాజకీయాలు చూడకుండా ఫ్యాక్టరీ కోసం ఆలోచించాలని,రైతుల ఫ్యాక్టరీ రైతులకు చెందాలని, లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ,సుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ సమితి ప్రతినిధి భీశెట్టి బాబ్జి అన్నారు,25 న ఆదివారం ఉదయం జామి గ్రామం దొండపర్తి లో ఏర్పాటు చేసిన చెరకు రైతుల సదస్సుకు అన్నమరాజుపేట, అలమండ, గొడుకొమ్ము, రామయ్య పాలెం,భీమసింగి, లొట్లపల్లి, గ్రామాలతో పాటుగా మండలం లోని వివిధ గ్రామాల చెరకు రైతులను ఆహ్వానించిన అనంతరం జామిలో కరపత్రాలను విడుదల చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుగరఫ్యాక్టరీ ని కాపాడుకోవడానికి అందరూ పెద్ద సంఖ్యలో చెరకు రైతుల సదస్సులో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారుసీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరావు మాట్లాడుతూ ఈ సుగరఫ్యాక్టరీ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు ఇచ్చిందని,మండల అభివృద్ధి కి ఫ్యాక్టరీ మూలమని జిల్లా కి గర్వంగా భీమసింగి సుగర్స్ ఉండేదని ప్రభుత్వం ఫ్యాక్టరీ ని తిరిగి తెరిపించాలని డిమాండ్ చేశారు.

గడచిన 10 రోజులుగా అన్నీ రాజకీయ పార్టీల నేతలను చెరకు రైతులను కలుస్తున్నామని చెప్పారు,

ఫ్యాక్టరీ పరిస్థితి చూసి రైతులకు ఆవేదన చెందుతున్నారు,ఈ కార్యక్రమంలో జామి మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు,సీపీఎం జిల్లా నాయకులు చల్లా జగన్,రైతు నాయకులు వేంద్రపు నాయుడుబాబు,తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి అమ్మవారుగా చంద్రంపాలెం దుర్గాలమ్మ



మధురవాడ : మహా విశాఖ చంద్రంపాలెం జాతరగట్టుపై వెలసిన శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ఆషాడ మాసం రొండోవ శుక్రవారం సందర్భంగా, అమ్మవారి ని శాకాంబరీ దేవి గా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ఆషాడం సారే సమర్పించి ప్రత్యేక పూజలు, విశిష్ట అభిషేకాలు నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకములు, సహస్ర ధార జల అభిషేకములు నిర్వహించి భక్తులు తెచ్చిన వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు ఈ పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్దలతో పాల్గొని అమ్మవారి దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, పోతిన శ్రీనువాసరావు, నాగోతి తాతారావు, పోతిన శివే అప్పారావు, పిళ్ళా శ్రీనివాస రావు, దుక్క వరం, పిళ్ళా వెంకట రమణ, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా అప్పన్న, గ్రామా పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువీకరణ పత్రాల జారీలో అవినీతి, జాప్యం ను అరికట్టాలి

## - జనసేన పక్ష నేత పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం : తహసీల్దార్ కార్యాలయాల్లో ధ్రువీకరణ పత్రాలు జారీలో జరుగుతున్న అవినీతి ని అరికట్టాలని కోరుతూ 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విద్యార్థుల ప్రవేశాలకు అవసరమైన పలు రకాల ధ్రువీకరణ పత్రాల కోసం విశాఖ జిల్లా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన పేర్కొన్నారు. పత్రాలను జారీ చేయాల్సిన జిల్లా లోని తహసీల్దార్ కార్యాలయాల్లో మితిమీరిన జాప్యంతో పాటు పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంది అని తెలియజేసారు. కొన్ని కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులను బ్రోకర్లు గా నియమించుకుని మరి ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు అని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా అమలు జరుగుతున్న నవరత్నాల కోసం లబ్ధిదారులు ప్రతియేటా కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు ,ఒంటరి మహిళ ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి వస్తుంది అని సంక్షేమ పథకాలు వీటితో ముడిపడి ఉండడంతో గ్రామ సచివాలయ సిబ్బందికి వరంగా మారింది అని అన్నారు. వీటికి తోడు విద్యార్థులు ప్రవేశాల కోసం పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం నుంచి పొందవలసి వస్తుంది అని లబ్ధిదారుల అత్యవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత కార్యాలయాల్లో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు అని పేర్కొన్నారు. లంచాలు చెల్లించని లబ్ధిదారుల దరఖాస్తులు ప్రతి కార్యాలయంలోనూ వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. సమయానికి ధ్రువీకరణ పత్రాలు రాకపోవడం తో సామాన్య ప్రజలు సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారు అని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో అవినీతికి తావులేకుండా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోనూ ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే రైస్ కార్డు ను ఆదాయ ధ్రువీకరణ పత్రంగా గుర్తిస్తాం అని స్పష్టం చేశారు అని రైస్ కార్డు ఉన్న వారిని కూడా ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వేధించి వద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి అని విజ్ఞప్తి చేసారు. ఈ అంశంపై దృష్టి సారించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి అని కలెక్టర్ ని కోరారు. కులం అనేది ఎప్పటికప్పుడు మారదు కాబట్టి ఒక వ్యక్తి ఒక సారి కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి తరువాత పదే పదే తిరిగి అడగాల్సిన అవసరం లేదు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. విచిత్రంగా వివిధ శాఖల అధికారులు ఏటా కొత్తగా కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని వత్తిడి చేస్తున్నారు అని దీనిపై కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి అని కలెక్టర్ ని కోరారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీలో ఆగస్టు 16 నుంచి పాఠశాలల పునఃప్రారంభం

మొదటి విడత నాడు-నేడు కింద రూపుదిద్దుకున్న స్కూళ్లను ప్రజలకు అంకితం చేయనున్న ముఖ్యమంత్రి రెండోవిడత నాడు నేడుకు అదే రోజు శ్రీకారం అదే రోజు విద్యాకానుక ప్రారంభం నూతన విద్యా విధానం విధి, విధానాలపై ఆగష్టు 16నే ప్రకటన నూతన విద్యావిధానంపై గత సమావేశాల్లో ఆలోచనలు, వాటిని ఖరారు చేయడంపై చేసిన కసరత్తును సీఎంకు వివరించిన అధికారులు నూతన విద్యావిధానాన్ని అనుసరించి స్కూళ్ల వర్గీకరణ ఖరారు ఏమైనా మెరుగులు దిద్దాల్సి ఉంటే.. ఈ ప్రక్రియ పూర్తిచేసి ఆగస్టు 16న నూతన విద్యా విధానం విధివిధానాలను వెల్లడించాలన్న సీఎం కొత్త విద్యావిధానంలో పీపీ-1 నుంచి 12వ తరగతి వరకూ ఆరు రకాల స్కూల్స్ శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ ( పీపీ-1, పీపీ-2) ఫౌండేషన్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2, 1, 2 తరగతులు) ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2, 1, 2, 3, 4, 5 తరగతులు) ప్రీహైస్కూల్స్ (పీపీ-1, పీపీ-2, 1, 2, 3, 4, 5, 6, 7 తరగతులు) హైస్కూల్స్ (3 నుంచి 10వ తరగతి వరకూ) హైస్కూల్ ప్లస్ ( 3 నుంచి 12వ తరగతి వరకూ) రానున్నాయని

తెలిపిన సీఎం. ఫౌండేషన్ స్కూళ్లలో భాగంగా అంగన్ వాడీల నుంచే ఇంగ్లిషు మీడియం ప్రారంభం అవుతుంది శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్గా అంగన్వాడీలు రూపాంతరం చెందుతాయి. శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్కు ఫౌండేషన్స్కూల్స్ మార్గనిర్దేశకత్వం వహిస్తాయి. ఇక్కడ కూడా ఎస్జీటీ టీచర్లు పర్యవేక్షణచేస్తారు, ఉత్తమ బోధన అందేలా చూస్తారు. శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ ప్రతి ఆవాసంలో ఉంటుంది. కిలోమీటరు లోపలే ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటవుతుంది మూడు కిలోమీటర్ల పరిధిలో హైస్కూల్ ఉంటుంది మూడు కిలోమీటర్ల పరిధి దాటి ఒక్క స్కూలూ ఉండదు వీటన్నింటినీ పక్కాగా ఏర్పాటు చేస్తూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయబోతున్నాం. ఉపాధ్యాయులను అత్యంత సమర్ధవంతంగా ఉపయోగించుకోవడమే నూతన విధానం ప్రధాన లక్ష్యం పిల్లలకు ప్రతి సబ్జెక్టుపై నైపుణ్యం, ఆ సబ్జెక్టులో చక్కటి పరిజ్ఞానం ఉన్న టీచర్లతో బోధన ఉంటుంది ప్రస్తుతం 5 తరగతి వరకు ప్రతి టీచర్ 18 రకాల సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఇంటర్ తర్వాత డిప్లమో ఇన్ ఎడ్యుకేషన్ చేసి సెకండరీ గ్రేడ్ టీచర్లుగా పనిచేస్తున్నారు. కొన్ని చోట్ల సుమారు 200 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు, మరికొన్ని చోట్ల నలుగురికి ఒకే టీచర్ బోధిస్తున్న పరిస్థితి ఉంది. నూతన విద్యా విధానంలో ఈ రకమైన పరిస్థితుల్లో మార్పు తెస్తున్నాం. 5వ తరగతి వరకు 18 సబ్జెక్టులును బీఈడీ, పీజీ చేసిన ఉపాధ్యాయులతో సబ్జెక్టుల వారీగా పిల్లలకు బోధన అందించబోతున్నాం. తద్వారా పిల్లలకు ఫోకస్డ్ ట్రైనింగ్ వస్తుంది విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి శాస్త్రీయంగా ఉండేలా రూపొందిస్తున్నాం ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ రాబోతున్నారు. ఎందుకు ఈ విధానానికి పోతున్నామనే దానిపై మరింత జాగ్రత్తగా అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశం

ఫౌండేషన్ స్కూల్స్, నూతన విద్యా విధానంపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు జరిగాయా లేదా అని అధికారులను ప్రశ్నించిన సీఎం ఇప్పటికే వివిధ సంఘాల ప్రతినిధులతో విస్తృతంగా చర్చించామన్న అధికారులు ఇందులో ఎటువంటి సందేహాలకు తావుండరాదు. తల్లిదండ్రులకు కూడా ఈ విషయం స్పష్టంగా అర్థం కావాలి నూతన విద్యా విధానం వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వారికి తెలియాలి

**ఆ మేరకు విస్తృతంగా అవగాహన కలిగించాలి : సీఎం ఆదేశం**

నాడు - నేడు, నూతన విద్యావిధానంకోసం మనం సుమారు రూ.16వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం దీని ద్వారా సాధించబోయే లక్ష్యాలను స్పష్టంగా చెప్పాలి ఈ రకమైన మార్పులు తీసుకురావడం ద్వారా విద్యావ్యవస్థ పునరుజ్జీవనానికి ఏం చేయబోతున్నామో చెప్పాలి మరోవైపు ఉపాధ్యాయులకు కూడా దీనిపై సమగ్ర అవగాహన కలిగించాలి నూతన విద్యా విధానంలో ఏరకంగా ఉద్యోగ తృప్తి ఉంటుందో వివరించాలి అంగన్వాడీలకు మరింత ప్రోత్సాహం కలిగించేందుకు వారికి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేస్తున్నాం ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా హేతుబద్దీకరణ జాతీయ ప్రమాణాలను అనుసరించి విద్యావ్యవస్థ ఏ స్కూలునూ మూసేయం, ఎవ్వరినీ తొలగించం, మొదటి విడత నాడు-నేడులో అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్ధవంతంగా ముందుకు సాగాలి

అధికారులతో సీఎం వైఎస్ జగన్ స్పష్టీకరణ పిల్లల భవిష్యత్తుకోసం, సమాజ శ్రేయస్సు కోసం ఇంత ఖర్చు పెడుతున్నాం ఎక్కడా అవినీతికి, వివక్షతకు తావుండరాదు, ఇలాంటి ఆలోచన గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు పిల్లల చదువుల కోసం ఇంత ఖర్చు చేసిన ప్రభుత్వమూ గతంలో లేదు పారదర్శకతతో పనులు ముందుకు సాగాలి అవినీతి ఏ స్థాయిలో ఉన్నా సహించేది లేదు అధికారులకు స్పష్టం చేసిన సీఎం నూతన విద్యా విధానం, నాడు నేడు తొలిదశ పనులు పై సీఎంకు వివరాలందించిన అధికారులు తొలిదశలో నాడు-నేడు చేపట్టిన స్కూల్స్లో పనులు దాదాపు పూర్తయ్యాయన్న అధికారులు అమ్మఒడి, నాడు-నేడు, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిషు మీడియం వంటి సంస్కరణలు విద్యా వ్యవస్థలో మంచి ఫలితాలు అందించబోతున్నాయన్న అధికారులు స్కూల్స్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, జగనన్న విద్యా కానుక పంపిణీపై సమగ్ర వివరాలు అందించిన అధికారులు ఆగష్టు 16 నాటికి అంతా సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన సీఎం వరుసగా రెండేళ్లు పరీక్షలు నిర్వహించకుండానే టెన్త్ విద్యార్థులను పాస్చేశామన్న అధికారులు కొన్ని రిక్రూట్మెంట్లలో మార్కులను పరిగణలోకి తీసుకుంటున్నారని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న అంశాన్ని ప్రస్తావించిన అధికారులు దీన్ని పరిగణలోకి తీసుకుని 2020 టెన్త్ విద్యార్థులకూ కూడా మార్కులు ఇవ్వాలని నిర్ణయం అంతర్గత పరీక్షల ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు అలాగే 2021 టెన్త్ విద్యార్థులకూ మార్కులు ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు స్లిప్టెస్టుల్లో మార్కులు ఆధారంగా 70శాతం మార్కులు, ఫార్మెటివ్ అసెస్మెంట్ ఆధారంగా మిగిలిన 30శాతం మార్కులు ఇస్తామన్న అధికారులు మొత్తం మార్కులు ఆధారంగా గ్రేడ్లు ఇస్తామని వెల్లడి

సమీక్షలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ కృతిక శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వశిక్షాఅభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రి సెల్వి, పాఠశాల విద్యాశాఖ సలహాదారు ఎ మురళీ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఏపీలో ఇంటర్ సెకండియర్ ఫలితాలు విడుదల

నుంచి 23 వరకు) ప్రకారం జరగలేదు. ఆపై సుప్రీంకోర్టు సూచనల మేరకు పరీక్షలు రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫలితాల వెల్లడికి అనుసరించాల్సిన విధానంపై సూచనల కోసం ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి ఛాయారతన్ నేతృత్వంలో హైపవర్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ సూచనల మేరకు టెన్త్, ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ప్రాక్టికల్స్ మార్కుల ఆధారంగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు మార్కులు ఇవ్వడంపై బోర్డు కసరత్తు జరిపి ఫలితాలను విడుదల చేశారు.

# సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం

వెళుతున్నట్టు మంత్రి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల కన్నా ఇంకా ఎక్కువ సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు.సంక్షేమ పథకాల అమల్లో మన రాష్టము దేశానికే ఆదర్శగా నిలిచిందని ఆయన చెప్పుకొచ్చారు. శాఖా పరంగా వ్యవస్థను మరింత పారదర్శకంగా చేసేందుకు సహకార శాఖలో సంస్కరణలు చేపడుతూ సహకార బ్యాంకులను బలోపేతం చేస్తున్నామన్నారు.రైతుల భాగస్వామ్యంతో పూర్తి పారదర్శకత కలిగిన వ్యవస్థను తయారు చేస్తున్నామన్నారు.నిధుల దుర్వినియోగాన్ని, ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని సహించమనని ఆయన స్పష్టం చేశారు . సహకార శాఖలో ఆడిట్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు .ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటిల్లో పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ చేబడుతున్నామన్నారు .

అబ్కాబ్లో నూతన మానవ వనరుల పాలసీని అమలు చేస్తున్నామన్నారు .వాణిజ్య బ్యాంకులతో పోటీపడేలా మన సహకార బ్యాంకుల సేవలు విస్తృతం చేయాలనని ఆయన అభిలాషించారు. నాబార్డు వారి నాబ్కాన్స్ సంస్థ ఆధ్వర్యంలో సహకార శాఖ బలోపేతానికి అమలు చేయాల్సిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామన్నారు . అన్ని రంగాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు .కృష్ణా జిల్లా డిసిసిబి సుమారు రూ .7200 కోట్ల టర్నోవర్ తో పురోగతి సాధిస్తోందన్నారు .ఈ సహకార కేంద్ర బ్యాంకుకి మంచి చరిత్ర వుంది మరెంతో ఉన్నతమైన భవిష్యత్తు వుందన్నారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహనరావు , కైలీ అనిల్ కుమార్, జోగి రమేష్, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ , ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి , మాజీ మంత్రి వసంత నాగేశ్వర రావు , రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ,కృష్ణ జిల్లా డిసిసిబి నూతన ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు , ఇతర సభ్యులు , వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ హ్యాకింగ్ కి బాధ్యత వహిస్తూ
# అమిత్ షా రాజీనామా చేయాలి



### కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్, రాష్ట్ర అధికార ప్రతినిధి కిమిడి దేవి

పాడేరు : ఫోన్లు హ్యాంకింగ్ ను ఖండిస్తూ అరకు పార్లమెంట్ జిల్లా నుండి రాష్ట్ర అధికారి ప్రతినిది కిమిడి దేవి గారు మాట్లాడుతూ బిజేపీ పార్టీ కాంగ్రెస్ పార్టీ ని ఎదురుకోలేక చాలా చీప్ ట్రిక్స్ తో కాంగ్రెస్ పార్టీ ముఖ్యుల ఫోన్ నంబర్ల ను ట్యాపింగ్ చేస్తున్నారని ఇంత చేతకాని ప్రభుత్వాన్ని ఎక్కడ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు,

ప్రజా క్షేత్రం లో నీతిగా న్యాయం గా ఉండాలి గాని అధికారం కోసం ఇలాంటి చీప్ ట్రిక్స్ ఏంటని ప్రశ్నించారు. ప్రముఖుల సందేశాలకే భద్రత లేనప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా భద్రత ఉంటుందని తెలిపారు, ఫోన్ ట్యాపింగ్ లకు బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఫోన్ ట్యాపింగ్ లను సుప్రీమ్ కోర్ట్ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# సీజనల్ డిసీజెస్ మీద అవగాహన సదస్సు



భీమునిపట్నం : ప్రభుత్వ ఆసుపత్రి భీమునిపట్నం లో గ్రామ సచివాలయం ఏఎన్ఎంలకు, ఆశాకార్యకర్తలకు సీజనల్ డిసీజెస్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపెర్డెంట్ డాక్టర్ డి.సిద్ధార్ధ కుమార్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధి లో గల అన్ని వార్డ్స్ లోను ఏ ఎన్ ఎం లను మరియు ఆశాకార్యకర్తలు విరివిగా పర్యటించి సీజనల్ డిసీజ్ మీద ప్రజలను చైతన్యపరిచి అనారోగ్య లక్షణాలు ఉన్న వారిని హాస్పిటల్ కి పరీక్షల నిమిత్తము పంపాలి అని అన్నారు. భీమునిపట్నం పరిధిలో కోవిడ్ పాజిటివ్ రేట్ పెరుగుతున్న కారణంగా తప్పనిసరిగా కోవిడ్ టెస్ట్స్ చేయించవలిసిందిగా సూచిం చారు. భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రి లో టెస్టింగ్ స్పెసిలిటీ మరియు టెస్టింగు కీట్స్ అందుబాటులో ఉన్నందున తప్పనిసరిగా ఆర్ టి పీ సి ఆర్ టెస్ట్ లను మాత్రమే చేయించా లిసిందిగా రాపిడ్ యాంటిజెన్ టెస్ట్స్ లను నిలిపివేయాలని ఆదేశించారు. అదేవిధంగా 45సం, లు దాటినవారికి మరియు 5సం లోపు పిల్లలు ఉన్న తల్లులకు, ప్రెగ్నట్ ఉమెన్స్ కి పాలుఇచ్చే తల్లులకు, టీచర్స్ కు వెక్సిన్ అందుబాటులో ఉన్నందున తప్పని సరిగా వేయించు కోవాలని ఆదేశించారు.

మరియు కోవిడ్ పాజి టివ్ ఉన్నవారికి తప్పనిసరిగా టీబీ టెస్ట్స్ చేయించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ప్రేమ్ కుమార్, పి. చక్రవర్తి, మీనాక్షి మరియు ఎఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజువాక ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

### - ఎమ్మెల్యే నాగిరెడ్డి కి గాజువాక జర్నలిస్ట్ సంఘం వినతి



గాజువాక : జర్నలిస్టుల సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తూ వాటి సత్వర పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న గాజువాక జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాకలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రెస్ క్లబ్ నిర్మాణం నిమిత్తం స్థలం కేటాయిం చాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. దీనిపై సాను కూలంగా స్పందించిన శాసనసభ్యులు తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కె.రాము, పితాని.ప్రసాద్, కొయిలాడ పరశురాం, మూలా గిరిబాబు, మూర్తి వసంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

### - సీఎం దృష్టికి ఉపాధ్యాయ సమస్యలుతీసుకెళ్తానని

## ఎమ్మెల్యే ధర్మశ్రీ హామీ

చోడవరం : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్య లను పరిష్కరిం చాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుక్రవారం ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చించివారి సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరం, బుచ్చయ్య పేట, రావికమతం, మాడుగుల, చీడికాడ మండలాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

# చోడవరం సిహెచ్‌సి లో అపస్మారక స్థితికి అప్పుడే పుట్టిన శిశువు

### - సకాలంలో స్పందించిన డాక్టర్ వినయ్ కుమార్- ప్రాథమిక చికిత్స అనంతరం కోలుకున్న శిశువు
### - తప్పిన ముప్పు - ఆనందంలో తల్లి, కుటుంబ సభ్యులు



శిశువుకు అత్యవసర ప్రథమ చికిత్స అందిస్తున్న చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ వినయ్‌కుమార్



- చికిత్స అనంతరం కోలుకున్న శిశువు

చోడవరం: మండలంలోని శేమునాపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ నేలపూడి మహాలక్ష్మి (24) గురువారం రాత్రి9 గంటల సమయంలో చోడవరం సిహెచ్‌సి లో చేరి 10 గంటల సమయంలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం సమయంలో కడుపులో ఉన్న శిశువు మెడకు పేగు చుట్టుకోవడంతో డెలివరీ అనంతరం శిశువు పరిస్థితి విషమంగా మారింది. ముఖ్యంగా శిశువు ఎలాంటి స్పందన లేకపోవడం, యాడకపోవడంతో వైద్య సిబ్బంది తో పాటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆందో ళనకు గురయ్యారు. అప్పటికే విధుల్లో ఉన్న చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ కుమార్ కు పరిస్థితి వివరించడంతో వెంటనే స్పందించి శిశువుకు అవసరమైన అత్యవసర ప్రాథమిక చికిత్స అందించారు. సుమారు గంటపాటు సి పి ఆర్ చేయడంతో శిశువు పల్స్ నార్మల్ కు వచ్చి, యాడవడంతో సిబ్బంది, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పుట్టిన శిశువు విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కు శిశువును తరలించేందుకు ముందస్తు జాగ్రత్తలు లో భాగంగా 108 అంబులెన్స్ సిద్ధం చేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం శిశువు పరిస్థితి మెరుగవడంతోప్రమాదం తప్పిందని సకాలంలో స్పందించి ఆపద కాలంలో ఆదుకున్న డాక్టర్ వినయ్ కుమార్ కు, వైద్య సిబ్బందికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పన్న కు నేడు చివరి విడత చందనం సమర్పణ

సింహాచలం : నేడు ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారికి చివరి విడత చందన సమర్పణకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు స్వామికి సమర్పించ నున్న చందనంలో సుగంధ ద్రవ్యాలను మిళితం చేశారు. స్వామికి మూడు మణుగుల చొప్పున 120 కేజీలు మొత్తం నాలుగు దఫాలుగా 480 కేజీల చందనం స్వామికి సమర్పిస్తారు. ఏఈఓ రాఘవ కుమార్, స్థానాచార్యులు టీపీ రాజగోపాల్, ప్రధాన అర్చకులు గోపాల కృష్ణమాచార్యుల సమక్షంలో సుగంధ ద్రవ్యాలు మిళితం చేశారు. ఈ సిద్ధం చేసిన చందనమును చివరి విడత చందనం సమర్పించనున్నారు. ఈసమర్పనతో స్వామి వారు భక్తులకు పరిపూర్ణ ఆకారంలో దర్శనం ఇవ్వనున్నారు.



# పూర్ణామార్కెట్‌ను పర్యటించిన

### 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం : పూర్ణామార్కెట్ వ్యాపారులు అందరూ కోరిక మేరకు మార్కెట్‌కు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు మార్కెట్ పర్యటన చేశారు. అక్కడ ఉన్న వ్యాపారులు సమస్యలను తెలుసు కున్నారు. వెంటనే తగినట్లు పరిష్కరించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఇంజనీరింగ్ వారికి ఆదేశాలు జారీ చేశారు. జివియంసి మేయర్, కమిషనర్ ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఏఇ కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, వైఎస్సార్‌సీపీ 35వ వార్డు నాయకులు, కార్యకర్తలు, పూర్ణా మార్కెట్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



# ఖచ్చితమైన, సమగ్ర సమాచారాన్ని నాక్‌కు సిద్ధం చేయాలి

### ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామమోహనరావు




నాక్ కమిటీ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య కె.రామ మోహన రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడియేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపుకు దరఖాస్తు చేసేసయమంలో ఖచ్చితమైన, సమగ్ర వివవాలను అందించాల్సి ఉంటుందని ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఆయన విశ్వవిద్యాలయస్థాయి నాక్ స్టీరింగ్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం నాక్‌కు దరఖాస్తు చేసే విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. మనం అప్‌లోడ్ చేసే ప్రతీ వివరాలకు అనుబంధంగా ఖచ్చితమైన డాక్యుమెంట్లను పొందుపరచడం అవసరమన్నారు. దీనికి నేటి నుంచి సన్నద్ధం చేయాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలకు సంబంధించిన అంశాలు, వివరాలు సమగ్రంగా సేకరించడం ఎంతో అవసరమన్నారు. ఇ కంటెంట్ డెవలప్‌మెంట్, ఆన్‌లైన్ సదస్సులు నిర్వహణ, సర్టిఫికేషన్ తదితర వివరాలు ఆచార్యుల నుంచి పొందాలని తెలిపారు. విశ్వవిద్యాలయ భవిత, ప్రగతి పనితీరు నాక్ కమిటీ సభ్యులపై ఆధారపడి ఉంటుందనే విషయం గుర్తించాలన్నారు. ముమ్మర కసరత్తు, సన్నద్ధత ఎంతో అవసరమన్నారు.

ప్రతీ సంవత్సరంలో విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళిక, సిలబస్‌లో చోటుచేసుకున్న మార్పులు, నూతన కోర్సులు వంటివి పొందుపరచాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రత్యేకతను తెలియజేసే ప్రత్యేక కథనాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

# 26, 27 న హలో బీసీ.. ఛలో ఢిల్లీ.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - విశాఖ జిల్లా యువజన బీసీ సంక్షేమ సంఘం



విశాఖపట్నం న్యూస్ లీడర్ జూలై 23: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈనెల 26, 27 వ తేదీన హలో బీసీ చలో ఢిల్లీ అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ యూత్ ప్రెసిడెంట్ డబ్బిరు కుమార్ స్వామి తెలిపారు. డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమాన్ని సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలగాల నూకానమ్మ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నినాదంతో ఉద్యమం చేయనున్నామన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. క్రిమిలేయర్ ను రద్దు చేయా లని కోరారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద ధర్నా చేసి అనంతరం పార్లమెంటు వరకు ర్యాలీగా వెళ్తామని తెలియజేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి బీసీలు రానున్నారని, అలాగే విశాఖలో దాదాపు 100 మంది వరకు చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరుతారు అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో...

రాష్ట్ర ఆర్గ నైజేషన్ సెక్రెటరీ సీపాన వెంకటరమణ, రాష్ట్ర కార్య దర్శిలు ఒమ్మి ఈశ్వర యాదవ్, వారణాసి అమ్మాజీ రావు, బిసి టైమ్స్ ఇంచార్జ్ పితాని ప్రసాద్, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు అను చంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విద్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లా యూనివర్సిటీ లో
# పీజీ మరియు యూజీ కోర్సులకు ప్రవేశ పరీక్షలు



సబ్బవరం : కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ( క్లాట్) 2021 - పీజీ, మరియు యూజీ కోర్సు లకు శుక్రవారం జరిగిన ప్రవేశ పరీక్ష ఆంధ్రప్రదేశ్ లోని ఇతర మూడు పరీక్షా కేంద్రాల తో బాటు విశాఖపట్నం కేంద్రం అయిన దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో నేడు జరిగింది. మొత్తం 310 అభ్యర్థులు లు విశాఖ పట్నం కేంద్రం ను ఎంపిక చేసుకొనగా 265 మంది పరీక్ష కు హాజరయ్యారు. పరీక్ష జరుగు తున్న విధానమును డిఎస్ఎన్ఎల్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎస్.సూర్య ప్రకాష్ పరిశీలించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్ష ను నిర్వహించారు.

# విజయభాను సంపాదకీయం

## మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.



విశాఖ నగరంలో బైక్ చోరీ నేరస్థులను అదుపులో తీసుకున్న సిటీ క్రైమ్ పోలీసులు ఈ మేరకు శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్లో డిసిపి సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో 15 చోరీకేసులో 20 మందిని అరెస్టు చేయగా మరో ఏడుగురు జువైనల్ కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వీళ్లు వద్ద నుండి రికవరీ చేసిన 8 తులాల గోల్డ్ 5:30 కేజీల 13 బైకులు ఒక జనరేటర్ ఒక క్రేన్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం చోరీ సొత్తు విలువ 8 లక్షల 80 వేలు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



*ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ గా నియమితులైన కాయల వెంకటరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.ఈ కార్యక్రమంలో సుర రెడ్డి ,రవి కృష్ణ రెడ్డి, వ్యాపారవేత్త పేడాడ నర్సింగరావు, యువ సినీ నటుడు దీపక్ సరోజ్ తదితరులు పాల్గొన్నారు.*

## పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహోత్సవం



అక్కయ్యపాలెం : ఆజాది కా అమృత్ మహోత్సవాన్ని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో ఘనంగా నిర్వహించారు. 75 వసంతాల స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆజాది కా అమృత్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. ఇదే కోవలో కేంద్ర నౌకలు షిప్పింగ్ జలరవాణా మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని మేజర్ పోర్ట్ లలో ఆజాది కా అమృత్ మహోత్సవాన్ని నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా గా పోర్ట్ పరిధిలోని పాఠశాలల్లో పిల్లలకు శుక్రవారం పలు పోటీలను నిర్వహిస్తున్నారు. విశాఖ పట్నం పోర్ట్ ట్రస్ట్ పరిధిలో సాలిగ్రామ పురం పోర్ట్ హైస్కూల్ లో ఎస్సే రైటింగ్ , పాటల పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోర్ట్ అధికారులు హై స్కూల్ ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతం కార్యదర్శిగా భరద్వాజ నియామకం



సాగర్‌నగర్ : నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నేపధ్యం గల గీతం సొసైటీ నూతన కార్యదర్శిగా ఎమ్.భరద్వాజను నియమిస్తు సొసైటీ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో విస్తరించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిరంతర ప్రగతిని గత 41 సంవత్సరాలుగా గీతం సొసైటీ పర్యవేక్షిస్తోంది. ఇప్పటి వరకు గీతం సొసైటి కార్యదర్శిగా మార్గదర్శకం చేసిన బి.వి.మోహనరావు సేవలను, అంకిత భావాన్ని ప్రశంసిస్తు తీర్మానం చేసిన గీతం సొసైటీ పాలక వర్గం నూతన కార్యదర్శిగా ఎమ్.భరద్వాజను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అమెరికాలోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ నుంచి ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్‌ను, పెన్‌సిల్‌వేనియా యూనివర్సిటీ నుంచి బ్యాచులర్ ఆఫ్ సైన్స్‌ను పూర్తి చేసిన ఎమ్ .భరద్వాజ అమెరికాలోని పలు పరిశ్రమలకు మూడున్నర సంవత్సరాల పాటు సలహాదారునిగా పనిచేశారు. గత రెండు సంవత్సరాలుగా గీతం సొసైటీ సంయుక్త కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. గీతం నూతన కార్యదర్శిగా నియమితులైన భరద్వాజను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

### బీచ్ రోడ్ లో యూనియన్ పేరుతో

## చిల్లర వర్తకులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- బినామీ వర్తకులను గుర్తించి అర్హులకు స్థానం కల్పించండి
- బీచ్ ప్రాంతంలో తినుబండారాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి
- జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, నెడ్ క్యాప్ చైర్మన్ కే కే రాజు



విశాఖపట్నం : బీచ్ రోడ్ లో యూనియన్ పేరుతో చిల్లర వర్తకులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు సంయుక్తంగా జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సృజన తో పలు అంశాలపై చర్చించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ పరిధి 21 వార్డ్ లో ముఖ్యంగా ఆర్.కె బీచ్ నుంచి వుడా పార్క్ వరకు ఉన్నటువంటి తోపుడు బళ్ళు తో పాటు చిన్న చిన్న వ్యాపారుల వద్ద యూనియన్ పేరు చెప్పి కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టి వచ్చిందని అన్నారు. అదేవిధముగా ఒక్కఒక్కరికి 10 షాప్లు , 15 వరకు ఐస్క్రీమ్ బళ్ళు కేవలం రెండు మూడు కుటుంబాలు కలిగి వున్నారని, ఆయా కుటుంబాలు అరాచక శక్తులుగా మారి, వారు చెప్పిందే అనుసరించాలని లేని పక్షంలో వారిపై దాడులకు పాల్పడతూ భయభ్రాంతులకు గురిచేస్తూ, స్థానికంగా చిల్లర వ్యాపారుల అందరి నోర్లు కొడుతున్నారు. ఇకపై ఒక్క షాప్ మించి ఎవరైనా షాపులు కలిగిఉంటే వాటిని తొలగించాలి మరియు అద్దెలకు షాపులను ఎవరైనా ఇస్తే వాటిని తొలగించి సొంత వ్యాపారం చేసుకున్న వారికీ అవకాశం కల్పించాలని కోరారు. బీచ్ రోడ్ లో ఎమ్.ఆర్.పి ధరలకన్నా అధికంగా అమ్ముతూ, సామాన్యులకు అందుబాటులో లేనివిధముగా ఆయా కుటుంబాలు ధరలను నిర్ణయిస్తున్నారని , ఆయా కుటుంబాలు రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడతూ , చిన్న చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తూ,రోజు వారి వసూలుకు పాల్పడుతున్నారని పలువురు తమకు తెలిపారని అన్నారు.,అధిక షాపులను కలిగి వున్న వారి నుంచి షాపులను తొలగించి , దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టి, ఇకపై ఎవరు వసూళ్లకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి లేని పరిపాలన అందించాలని నిరంతరం కృషి చేస్తున్నారని , వార్డ్ పరిధిలో దళారులకు అద్దెలు చెల్లించకుండా , ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా కృషి చేయాలని విన్నవించారు. . ప్రపంచ నలుమూలల నుంచి వస్తున్న పర్యాటకులను దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్యలు చేపట్టాలని మనవి చేశారు.. వార్డ్ పరిధిలో వైస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ ద్వారా వ్యాపారులకు ఉచితంగా ట్రేడ్ కార్డు లు అందజేయుటకు తాము కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం 21వ వార్డ్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతిపాదనల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు,పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సృజన తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రతిపాదనలు, పూర్తయిన వాటిని ప్రారంభోత్సవ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, నీలి రవి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.







*విశాఖపట్నం, కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజయన్ చైర్ పర్సన్ గా నియమితులైన చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు ను వారి స్వగృహంలో ప్రముఖ చలనచిత్ర నటుడు జోగినాయుడు మరియు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను,50వ వార్డు వైస్సార్సీపీ సినియర్ నాయకులు బగాది విజయకుమార్, పైడి కృష్ణారావు మాస్టర్, ఢిల్లీరావు, 47వ వార్డు జగజ్జీవన్ రావు,లక్ష్మన్,తారకేశ్వర్,నర్శింగ్,వేణు, 48వ వార్డు డొప్ప శ్రీను తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.*

**PLOTS FOR SALE**
CONTACT FOR VUDA APPROVAL PLOTS
*Visakhapatnam to 40km - with Gated - Community*
**U.V.RAMANA**
**9885788083**

## వ్యక్తిగత అదృశ్యంపై కేసు

మాకవరపాలెం : వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేశామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని కొత్తవీధికి చెందిన చింతకాయల సత్యనారాయణ(53) ఈ నెల 13న కళ్ల డాక్టర్ దగ్గరకు వెళ్లి వస్తానని చెప్పి ఇప్పటి వరకు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్ల వద్ద తిరిగినా ఆచూకీ లభించకపోవడంతో భార్య వెంకటలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## బండారుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధర్మిరెడ్డి నాయుడుబాబు



అచ్యుతాపురం : మాజీ మంత్రి, టీడీపీ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి తనయుడు బండారు అప్పలనాయుడుకు శుక్రవారం రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ధర్మిరెడ్డి నాయుడు బాబు (డ్రీమ్స్ నాయుడు) కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయుడు బాబు మాట్లాడుతూ యూత్ ఐకాన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీలో అనతికాలంలోనే తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిన యువకెరటం అన్నారు.

బండారు ను కలిసిన వారిలో ధర్మిరెడ్డి సన్యాసినాయుడు, లాలం సత్తిబాబు, రఘు తదితరులు ఉన్నారు.

## జీవో నెంబర్ 3 అమలుకై టిఎస్‌సి సమావేశంలో తీర్మానం చేయాలని నిరసన వ్యక్తం చేసిన సీపీఎం పార్టీ నాయకులు




పాడేరు : జీవో నెంబర్ 3 పై రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మెమోను రద్దు చేయాలని, గిరిజన ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్లు కల్పించాలని, శుక్రవారం సీపీఎం పార్టీ పాడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఎ వద్ద నిరసన చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందర రావు ఆర్.శంకర్ రావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లాక్కు, సూరిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ అనితకు శుభాకాంక్షలు



డిసిసిబి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : కొత్తగా నియమితులైన విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు దంపతులను మాకవరపాలెం వైసిపి నాయకులు రుత్తల సర్వం, ఈశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల రక్షణ కోసం దిశ యాప్ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోండి

**- వెంకన్నపాలెం లో సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ముమ్మర ప్రచారం**



వెంకన్నపాలెం లో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు అవగాహన కల్పిస్తున్న చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్

చోడవరం : మహిళల రక్షణ కోసం ప్రవేశ పెట్టిన దిశ యాప్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ కోరారు. చోడవరం- అనకాపల్లి ప్రధాన రహదారి వెంకన్నపాలెం జంక్షన్ లో శుక్రవారం ఉదయం వాహన దారులు, మహిళలకు దిశ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళల రక్షణకు, పోలీసులు సకాలంలో స్పందించి ఎందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వామివారికి లక్ష విరాళం




సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామికి హైదరాబాద్ కొండాపూర్ కు చెందిన జె.లోకేశ్వరరెడ్డి లక్ష రూపాయలు (రూ.1,00, 000) విరాళం ఇచ్చారు ఈ మేరకు పీఆర్వో ఆఫీసులోని డొనేషన్ల కౌంటర్లో లక్ష రూపాయల నగదును నగదును ట్రస్టుబోర్డు సభ్యుడు సూరిశెట్టి సూరిబాబు సమక్షంలో దేవస్థానం సిబ్బంది ఎస్.లక్ష్మణ ప్రసాద్ కి అందించారు. వెంటనే వారికి రిసీప్ట్, బాండ్ ... అందించడం జరిగింది. శ్రీస్వామివారి నిత్య అన్నదాన పథకానికి ఈ విరాళమిస్తున్నట్లు ప్రకటించారు. తన కుమారుడు సాయి శివ చరణ్ రెడ్డి పుట్టినరోజైన జూన్ 15 న భక్తులకు అన్నదానం చేయాలని కోరారు. ఆయనకు స్వామివారి దర్శన భాగ్యంతో పాటు వేద ఆశీర్వాదం, ప్రసాదాలను అందించారు. ఆలయ ఏఈఏ రాఘవ కుమార్ డొనేషన్ ఇచ్చిన లోకేశ్వరరెడ్డిని.సూరిశెట్టి సూరి బాబు కూడా సాలువాతో సన్మానించారు. డోనర్లం దరికీ ఉచిత వీఐపీ దర్శనంతోపాటు ఆల యంలో వేద ఆశీర్వాదం, ప్రసాదాలను అందజేశారు.

## 15 కిలోల గంజాయి పట్టివేత



గొలుగొండ : కేడిపేట ఎస్సై సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కేడిపేట అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా 15 కేజీల గంజాయి పట్టుబడింది. చింతపల్లి మండలం రింతాడ గ్రామానికి చెందిన సోమల మహేష్, కొర్రా మహేష్‌లను అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో కేడిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు నేను సైతం వెన్నుదున్ను



బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : ఆపదలో ఉన్న కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్. నేను సైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులుకుసిరెడ్డి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన హార్ట్ ప్రొబ్లంతో బాధపడుతున్న కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీకి చెందిన పంద్ర వరలక్ష్మిని వారి తల్లిదండ్రులు పెద్దాసుపత్రిలో జాయిన్ వద్దని వాదించిన, వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఒప్పించి విశాఖపట్నం కేజీహెచ్ హస్పిటల్‌కి తరలించి మెరుగైన చికిత్స అందేలా డాక్టర్లతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి మాట్లాడి నేడు కేజీహెచ్ హాస్పిటల్ నుండి చికిత్స అనంతరం సురక్షితంగా పంద్ర వరలక్ష్మీ రెండు రోజులు క్రితం డిశ్చార్జ్ అయి వారి స్వగ్రామం రొబ్బసింగి వచ్చారని ఆ గ్రామ వ్యక్తుల ద్వారా తెలుసుకొని వెంటనే నేను ఉన్నాను నేను విన్నాను అని శివప్రసాద్ ఆదేశాలు మేరకు గురువారం సాయంత్రం పౌండేషన్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, నెల రోజులకు సరిపడా 25 కేజీల బియ్యం, నూనె, ఉప్పు, పప్పు, కారం, ఉప్మానూక, గోధుమ పిండి,స్నానం సబ్బు, బట్టల సబ్బు చింతపండు, ఆపిల్ పండ్లు, దానిమ్మ, ద్రాక్షపండ్లు, కాయగురాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ ఎవరికి తోచిన సహాయం వారు మానవత్వ ధోరణిలో ఆపదలో ఉన్న అభాగ్యులను చేతనైనంత సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సెగ్మెంట్ ఎంపిటిసి అభ్యర్థి బిడిజన అప్పారావు, అల్లూరి యువజన సంఘం చైర్మన్ టి.మల్లేష్, డౌనూరు హాస్టల్ వార్డెన్ పేట్ల గాంధీ, కృష్ణమాస్టర్, ఏర్నబేల్లి పంద్ర గంగరాజు, రాంమూర్తి, నాగరాజు, గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



కరోనా కష్టకాలం లో అక్షయ పాత్ర. ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు ఏన లేనివని తెలిపారు.అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆపరేషన్ హేడ్ అంబరీష్ భక్త దాసా మాట్లాడుతూ కోవిడ్ రెండవ దశ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని అవసర మైన వారి కొరకు ప్రాణాలను సైతము లెక్క చేయకుండా, సహాయ కార్యక్రమాలలో ముందుండి పనిచేయుచున్న గ్రామ సచివాలయం వాలంటీర్ లు ఆశ

భీమునిపట్నం :. భీమునిపట్నం ,ఆనందపురం మండలాల్లో స్కూల్ లలో పని చేస్తున్న శానిటరీ వర్కర్స్ మరియు ఇతర సిబ్బంది కి శుక్ర వారం గవర్నమెంట్ హై స్కూల్ లో అక్షయ పాత్ర వారు నిత్యవసర సరుకులు ను డిఇఓ బి.లింగేశ్వర రెడ్డి, ఎంఇఓ కెఎ బాలామణి లు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వర్కర్స్ తమవంతు ఉడతా భక్తి సహాయంగా దాతలు సహకారం తో ప్రారంభించా మని అన్నారు.ల్ల ఇందులో సుమారు 150 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ హెడ్ మాస్టర్ పి జగ్గా రావు, అక్షయ పాత్ర సభ్యులు మక్కున్ మాల్యా, ఇన్‌ఛార్జ్ సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ అందరి సామాజిక బాధ్యత

**- రాజాం రూరల్ సీఐ డి.నవీన్ కుమార్**





సంతకవిటి : మహిళల రక్షణ బాధ్యత ప్రతీ ఒక్క పౌరుడిపై ఉందని రాజాం రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయ సీఐ డి.నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం సంతకవిటి మండలం డోలపేట పరిధిలోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు దిశ యాప్ పై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ మొబైల్స్ ఉన్న విద్యార్థినిలకు యాప్ ని డౌన్ లోడ్ చేయించారు. ఆపదలో ఉన్న సమయంలో దిశ యాప్ మహిళలను తక్షణమే రక్షిస్తుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలకు ఈ యాప్ పై అవగాహన కల్పించాలని సూచిం చారు. యాప్ ఉన్న తమనే కాకుండా ఇతర మహిళలు ఆపదలో ఉంటే రక్షించాలని సూచించారు. ప్రతీ మహిళను కూడా అక్కచెల్లల్లా బావించాలని తెలిపారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని, ప్రతీ పౌరుడు ఈ విధానాన్ని అవలంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహనరావు, సంతకవిటి ఎస్ఐ ఆర్.జనార్ధనరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 'బండారు'జన్మదిన వేడుకలు



పరవాడ : మాజీమంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి తనయుడు, పెందుర్తి టిడిపి ఇంచార్జి బండారు అప్పలనాయుడు జన్మదిన వేడుకులు శుక్రవారము అయన స్వగ్రహమైన వెన్నలపాలెం గ్రామంలో అంగరంఘ వైభవంగా జరిగాయి.

ముందుగా మాజీజడ్పీటిసి సభ్యులు పైలజగన్నాదరావు, మాజీఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, 79వవార్డు కార్పోరేటర్ రౌతుశ్రీనువాస్, పరవాడ టిడిపి జడ్పిటిసి అభ్యర్ధి అట్టాసన్యాశిఅప్పారావు, తాణాం సర్పంచ్ కన్నూరుదేవి వెంకట రమణ,జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్య దర్శి వియ్యపు చిన్నా, భరణికం మాజీ సర్పంచ్ బొండా తాతారావు, గొర్లివానిపాలెం మాజీసర్పంచ్ గొర్లీ కనకారావు, కన్నూరు మాజీ సర్పంచ్ మడక రాజుల నాయుడు, శ్రీరామూర్తి, బంధం వెంకట రమణ, బొండా సన్నిదేముడు, అభి, పైల చినఅక్కు నాయుడు, పైల బుజ్జి, కొండలరావు, పైల రధాల సన్యాశిరావు, మంత్రి గిరిప్రసాద్ మరియు మండలములో గల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ బరిలో 20 మంది సభ్యులు

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జూలై 27వ తేదీన జరుగుతున్నందున, స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు పోటీలో 20 మంది సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారని,

తేది.23.07.2021 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉన్నా, బరిలో ఉన్న సభ్యులు ఎవ్వరునూ నామినేషనలు ఉపసంహరణ చేసుకోనందున పోటీలో 20 మంది సభ్యులూ ఉన్నారని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. జూలై 27వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల జరిగిన అనంతరం ఓట్ల లెక్కింపు జరిపించి గెలిచిన స్టాండింగ్ కమిటీ సభ్యుల ఫలితాలను ప్రకటిస్తామని కమీషనర్ తెలిపారు.

## నేరం జరగకముందే నిరోధించడానికి

# దిశ యాప్ ఉపయోగపడుతుంది

**- ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



చోడవరంలో దిశ యాప్ పై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : ఏదైనా అనుకోని పరిస్థితుల్లో మహిళలు ఇబ్బంది ఎదురైనప్పుడు నేరం జరగక ముందే వాటిని నిరోధించడానికి దిశ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని, స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణం లో దిశ యాప్ పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ మహిళల పట్ల నేరాలను పూర్తిస్థాయిలో నిరోధించేందుకు దిశ యాప్ ప్రభుత్వం రూపొందించిందని, ఆపదలో ఉన్న మహిళలు దిశ ఎస్ఓఎస్ కు కాల్ చేయడం ద్వారా పోలీసులు అప్రమత్తమై నిమిషాల వ్యవధిలోనే రక్షణ చర్యలు చేపట్టేలా ప్రత్యేక టీమ్లు ద్వారా పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. అంతకుముందు చోడవరంలో దిశ యాప్ అవగాహన కోసం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్ తో పాటు, చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, ఎస్ ఐ అట్టాడ వి భూషణరావు, మహిళా ఎస్ ఐ బి యమునా, వైసిపి నాయకులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జగన్నాథ స్వామి వారి ఉత్సవాలు

**మారు రథయాత్ర లో జగన్నాథ స్వామి వారు**

చోడవరం : పట్టణంలోని కేశవ స్వామి దేవస్థానంలో గత పది రోజులుగా జరుగుతున్న జగన్నాథ స్వామి వారి ఉత్సవాలు గురువారంతో ముగిసాయి.

ఈ సందర్భంగా ఉపాలయం లో ఉన్న బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారు మారు రథయాత్ర లో చేరుకున్నారు. జగన్నాథ స్వామి వేడుకల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో స్వామివారి భక్తులకు దర్శనమిచ్చి తన అనుగ్రహాన్ని అందించారు. ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన్ రామకృష్ణమాచార్యులు, సుదర్శన్ సీతారామాచార్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


మారు రథయాత్ర లో జగన్నాథ స్వామి వారితో ఆలయ అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జప ములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గంటలకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోటశ్రీను ఆధ్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం నగేష్, చిట్టెం వాసు,కూచిభట్ల.ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో త్రినాధరావు.ఆలయ ఏఈవో దామెర.కృష్ణారావు, సూపరింటెండెంట్ కోటమర్తి.సతీష్ మరియు దేవస్థానం అది .కారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేశారు.

# ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఫిట్టీ విద్యార్థుల ప్రతిభ

విశాకపట్నం : శుక్రవారం విడుదలైన ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఫిట్టీ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణులయినారు. మొత్తం పరీక్షకు హాజరయిన విద్యార్థులు 354 కాగా అందులో సానియా పాండా 985/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, 984/1000 మార్కులతో పి.సాయిహేమికా ద్వితీయ స్థానంలో, నిలిచారు. 98% పైగా 5 మంది విద్యార్థులు, 95% పైగా 74 మంది విద్యార్థులు, 90% పైగా 194 మంది విద్యార్థులు, 80% పైగా 315 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సెంటర్ హెడ్ శ్రీ పెండేల మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లి తండ్రులను,అధ్యాపకులను అభినందించారు.


సానియా పాండా
985/1000


పి.సాయిహేమికా
984/1000

# కాకినాడలో మొదటిసారిగా ఎసిడోసిస్ వైద్యం

## అత్యాధునిక వైద్య విధానంలో బ్లూ రే హస్పటల్ డా.శుభశేఖర్ రెడ్డి



కాకినాడ : కాకినాడ దంటు వారి వీధిలో ఉన్న బ్లూ రే హాస్పటల్ నందు అత్యాధునిక వైద్యం ఎసిడోసిస్ విధానాన్ని డా.శుభశేఖర్ రెడ్డి (నియోనేటాలజిస్ట్) అందించినట్లు పాత్రికేయులకు తెలిపారు. డా.శుభశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిక్కవోలు మండలం, కొమరిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ సుబీర్ బేగంకి పుట్టిన 40 రోజుల శిశువుకి జీవక్రియ సమస్య ఉండటం వల్ల రెండు,మూడు హాస్పటల్లో తిరిగినప్పటికీ నమ్మకం లేదని చెప్పడంతో అదే సమయంలో తనను సంప్రదించినట్లు తెలిపారు.కాకినాడలో ఉన్న బ్లూరే హాస్పిటల్ నందు అత్యాధునిక వైద్య విధానంతో అందరికీ ఆర్థికంగా,సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే వైద్యాన్ని అందిస్తున్నట్లు డా.శుభశేఖర్ రెడ్డి తెలిపారు. నవజాత శిశువులో మరల సంభవించే రసాయనక జీవక్రియ సమస్యతో బాధ పడుతున్న శిశువుకి వైద్యం అందించి బిడ్డను సురక్షితంగా ఆరోగ్యంగా కాపాడమని తెలిపారు.పాత్రికేయ మిత్రుల వారి పిల్లలకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువచ్చిన ఎడల వైద్యాన్ని అందించేందుకు డా.శేఖర్రెడ్డి భరోసా ఇచ్చారు.ఈచికిత్స ఆర్థికంగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అయినప్పటికీ డా.శేఖర్ రెడ్డి ఎటువంటి వైద్య ఖర్చులు ఆశించకుండా వైద్యాన్ని అందించినట్లు మహమ్మద్ సుబీర్ బేగం హాస్పటల్ డాక్టర్లకు, యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

# తిరుపతిరావు మాస్టర్ కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పెదబయలు : పెదబయలు మండలంలో సీతగుంట పంచాయతీ పెదబయలు గ్రామంలో నివాసముంటున్న నిక్కుల తిరుపతి రావు మాస్టారు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వెళ్లి నీక్కుల తిరుపతి రావు మాస్టర్ పార్థివ దేహా నికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఏ అవసరం వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని అధైర్య పడవద్దని ఓదార్చారు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వెంట జెడ్పీటీసీ అభ్యర్థి సాగర సుబ్బారావు ఎంపీటీసీ అభ్యర్థి త్రినాధ్ పార్ల మెంట్ వర్తక సంఘం అధ్యక్షుడు లోట్టి త్రినాధ్ పార్ల మెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్ ఐటీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కూడా వెంకట్రావు త్రినాధ్ మురళి రామారావు మహిళ నాయకులు కళావతి మహేశ్వరి ద్రౌపతి తదితరులు నివాళులు అర్పించారు.



# పరవాడను సందర్శించిన జేసీ కల్పనా కుమారి





పరవాడ : పరవాడ మండలములో గల పరవాడ,వెన్నలపాలెం సచివాలయాన్ని హౌసింగ్ జెసి కల్పనాకుమారి శుక్రవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరము తిక్కవానిపాలెం మరియు వెన్నలపాలెం లేఅవుట్ లును పరిశీలించారు.

జగనన్న హౌసింగ్ కాలనీ ఇళ్ళు నిర్మాణాలును త్వరతగతంగా పూర్తిచేయాలి అని అదికార్లును సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు, హౌసింగ్ డిఇ , హౌసింగ్ ఎఇ రెడ్డి,అర్ డబ్ల్యూయస్ ఎఇ షణ్ముఖ, పంచాయితీ రాజ్ ఎఇ గండి దేముడు, ఎమ్ఇఒ సునీత, ఇఒఅర్ డి.పద్మజ, మరియు రెవిన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు మల్లిఖార్జునరావు, అచ్యుతరావు, రమేష్, అర్ఐ రామారావు విఅర్వో కమలాకుమారి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డు పరిధిలో స్థానిక సమస్యలపై జోనల్ కమిషనర్ పర్యటన



భీమునిపట్నం : జీ వి ఎం సి భీమిలి జోన్ 2వ వార్డు పరిధిలో స్థానిక సమస్యలను తెలుసుకోడానికి స్థానిక నాయకులు ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎస్. వెంకట రమణ సంతపేట, రెడ్డిక వీధి, కుమ్మరి వీధి, ఆదర్శనగర్, గొల్లవీధి ప్రాంతాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి మంచి నీరు, కాలువలు, రోడ్లు వంటి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి ,చిప్పాడ వెంకటేష్, శిల్లా వంశీ రెడ్డి, సరగడ నాగి రెడ్డి , జగన్నాధ యల్లజి, ఈదరపల్లి శ్రీను, కంచుబోయిన వెంకట్రావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, మున్సిపల్ ఏఇ సుమన్ , సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కొయ్యూరు పోలీస్స్టేషన్లో 28న జాబ్ మేళా

## కొయ్యూరు సిఐ స్వామినాయుడు

కొయ్యూరు : ఈ నెల 28వ తేదీన కొయ్యూరు పోలీస్స్టేషన్లో జాబ్మేళా నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు తెలిపారు. నర్సీపట్నం ఏఎస్పీ మణికంఠ ప్రత్యేక చొరవతో జిఎంఆర్ రక్ష సంస్థలో సెక్యూరిటీ గార్డుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు సంస్థ మేనేజర్ ఎ.హనుమంతరావు తెలియజేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 28న కొయ్యూరు పోలీస్స్టేషన్ ఆవరణలో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. 10వ తరగతి పాసై, 166 సెం.మీ ఎత్తు ఉండి 18 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువకులు జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440904241, 9440904217, 9440904218 నెంబర్లను సంప్రదించాలన్నారు.



# కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా



కాకినాడ : ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కరించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాలు నాయకులు కాకినాడ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు.ఎస్సీ ఎస్టీ మోనటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ నందు జరుగుతున్న సందర్భంగా ప్రజాసంఘాలు ధర్నాకు పిలుపునిచ్చాయి. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకటాయపాలెం శిరోముండనం కేసును విచారణ పూర్తి చేసి,ప్రధాన ముద్దాయి తోట త్రిమూర్తులుతో పాటు అందరిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎమ్మెల్సీ పదవి నుండి త్రిమూర్తులును రీకాల్ చేయాలని, ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో దళితులు మహిళపై గుండాలతో దాడి చేయించిన ఈవో టీవీ సూర్యనారాయణను అరెస్టు చేయాలని,వాకపల్లి దళితులపై దాడి చేసిన కుల దురహంకారులను అరెస్టు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బీసీలు సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని,దొంగ అడంగలు,దొంగ రిజిస్ట్రేషన్లు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, 40 ఏళ్ళుగా ఎస్సీ,ఎస్టీ ,బీసీలు ప్రభుత్వ భూములు సాగు చేస్తుంటే ఆ భూములకు తహశీల్దారు దొంగ అడంగలు సృష్టించడం,దొంగ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని,ఆ భూములను సాగులో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద దళిత,మైనారిటీ, హక్కుల,వామపక్ష, విప్లవ పార్టీలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా జరిగింది.శుక్రవారం జరుగుతున్న ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సమావేశం ద్వారా ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, భూమి సమస్యలను, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐక్యవేదిక ఈధర్నా చేసింది.ఈధర్నాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,లిబరేషన్, జనశక్తి, సిపిఎం,దళితసంఘాలు, కెవిపిఎస్, ఏఐఎఫ్టియు తదితర సంస్థలు తరుపున ఏం.దుర్గాప్రసాద్, డి.శేష బాబ్జి,జె.వెంకటేశ్వర్లు, మోర్త రాజశేఖర్, ఆర్.లచ్చి బాబుఎం శ్రీను తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

## పంచాయతీల్లో సమూల అభివృద్ధి జరిపేందుకు

# సర్పంచులు కీలక పాత్ర పోషించాలి

- గ్రామ స్థాయి పరిపాలనలో భాగస్వామ్యం కావాలి

-రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



శ్రీకాకుళం : పంచాయతీల్లో అభివృద్ధి , మౌళిక వసతులు కల్పన, సంక్షేమం ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత పంచాయతీ సర్పంచులదేనని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అన్నారు. శుక్రవారం కుంటికోట వై.టి.సి కేంద్రంలో మందస మండలం సర్పంచులకు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. సర్పంచులు గ్రామాల్లో పూర్తి స్థాయి పాలనా విభాగంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చి గ్రామస్వరాజ్యానికి పునాదులు వేశారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన ఎంతో అవసరమని అన్నారు. పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో నిధులు అందిస్తున్నాయని వాటన్నిటి ఎలా ఉపయోగించాలి అనే విషయం మండల అభివృద్ధి అధికారుల సమక్షంలో శిక్షణ ఇవ్వడం వలన నిధులను ఎలా అభివృద్ధికి ఉపయోగించాలి అనే విషయం తెలియజేయడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. గతంలో సర్పంచులకు ప్రాధాన్యత ఎలా ఉండేదో వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఎలా ఇస్తుందో మీరే అర్థం చేసుకోవాలని తెలిపారు. 14, 15 వ ఆర్థిక సంఘ నిధులు ద్వారా పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. సచివాలయాలు నిర్మిస్తూ సర్పంచులకు ప్రధాన స్థానం ఏర్పాటు చేసి సర్పంచుల కార్యాలయం ఏర్పాటు చేసిన ఘన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దని అన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావాలని వారికి సముచిత స్థానం కల్పించేందుకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో, చట్ట సభల్లో స్థానం కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ, ప్రభుత్వం కూడా వైసిపి అని అన్నారు. పంచాయతీలకు ఆర.బి.కె కేంద్రాల, పాల సేకరణ కేంద్రాలు కల్పించి రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా అభివృద్ధి జరగాలని కోరారు. పంచాయతీల్లో సర్పంచులకు తెలియకుండా ఏపని జరిగేది ఉండదని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం కూడా సర్పంచుల సమక్షంలో లబ్దిదారులకు అందించేలా ఉండాలని అన్నారు. వర్షా కాలంలో వ్యాదులు ప్రభలే అవకాశం ఉందని వాటిని అరికట్టడానికి ముందస్తుగా గ్రామాల్లో పారిశుధ్యం పూర్తి స్థాయిగా జరగాలని అన్నారు. కోరినేషన్ చేయాలని మంచి నీటి బావులు, కొళాయి లు వద్ద బ్లీచింగ్ వేయించాలని పరిశరాలు శుభ్రంగా ఉంచడం బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ లకు కోరారు. పాలనా విభాగంలో సర్పంచులు మరింత శిక్షణ పొంది గ్రామ స్థాయి పరిపాలనకు ఉపకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందస, పలాస మండలాల మండల అభివృద్ధి అధికారులు తిరుమలరావు, ఎన్.రమేష్ నాయుడు లతోపాటు, ఇఒపిఆర్ డిలు పాల్గొన్నారు. మందస మండలం లో ఉన్న సర్పంచులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ ఆశయ సాధనకు కృషి చేస్తా

- నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజుకి అభినందనలు వెల్లువ





విశాఖపట్నం : నూతనంగా రాజకీయాల్లోకి వచ్చిన కేకే రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యత తీసుకున్న నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజా క్షేత్రంలో వాడవాడలా, వీధివీధిన, గడపగడపకు పర్యటిస్తూ తన కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తద్వారా అశేష జనాదరణ కలిగిన ఎదిగారు. అతి తక్కువ సమయంలో అత్యంత ప్రశంసనీయంగా ప్రభావవంతంగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ సహాయ సహకారం అందుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఇటు ప్రజలు లోనూ అటు అధినాయకుడు నవయువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రశంసలందుకున్న మాట విధితమే. ప్రజాసేవలో రాజసం కనబరిచిన కె కె రాజును రాష్ట్ర ప్రభుత్వం నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా నలుమూలల నుండి అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు నాయకులు తండోపతండాలుగా నియోజకవర్గ కార్యాలయానికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ నా పట్ల ఎంతో ఆదరణ అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా మీద ఎంతో నమ్మకంతో నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమించిన నవయువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, ఎల్లప్పుడూ బాధ్యతతో అంకితభావంతో పని చేస్తానని కేకే రాజు తెలిపారు.

# అంబులెన్స్ డ్రైవర్ కాంతారావుకు ఘన సన్మానం



కొయ్యూరు : అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు టి.మల్లేష్ ఆధ్వర్యంలో డౌనూరు పిహెచ్‌సి అంబులెన్స్ డ్రైవర్ గొర్లె కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కాంతారావు తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తు అలాగే ఇటీవల డౌనూరు పంచాయతీ రొబ్బసింగి గ్రామంలో పంగ్ర వరలక్ష్మి(బాలింతకు) ప్రాణాప్రాయ స్థితిలో ఉండగా సకాలంలో విశాఖ కేజిహెచ్‌కు తీసుకొనివెళ్లి అడ్మిట్ చేయడం వలన ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడటం జరిగిందన్నారు. కావున ఇలాంటి సేవలు ఎన్నో చేసినందుకు సన్మానం చేయడం జరిగిందన్నారు. అలాగే తన సొంత డబ్బులతో కాంతా రావు కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యా వసరాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సెగ్మెంట్ ఎంపిటిసి అభ్యర్థి బి.అప్పారావు, నేను సైతం ఫౌండేషన్ డైరెక్టర్ సురేష్‌పట్నాయక్, డౌనూరు సెమ్మెంట్ వైసిపి సీనియర్ నాయకులు ఉల్లి రామ్మూర్తి, స్థానిక వైసిపి నాయకులు పేట్ల గాంధీ, పంగ్ర గంగరాజు, సేవా సంఘం సభ్యులు కె.నాగరాజు, కృష్ణ(మాస్టార్) గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా టోక్యో ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుక!




టోక్యో: ఒలింపిక్స్ క్రీడా మహోత్సవం ప్రారంభమైంది. కరోనా నేపథ్యంలో కొద్ది మంది అతిథులు, ప్రేక్షకుల మధ్య వేడుకను నిర్వహించారు. భారీ సంఖ్యలో క్రీడాభిమానులు లేకున్నా.. బాణాసంచా పేల్చి.. నృత్యప్రదర్శనలు, లైట్‌షో నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నడిపించారు. వేడుకలో భాగంగా పోటీల్లో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన అథ్లెట్లు వారి జాతీయ పతాకంతో మార్చ్‌లో పాల్గొన్నారు. భారత అథ్లెట్లు కూడా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తూ మార్చ్‌ఫాస్ట్ చేశారు. పురుషుల తరపున హాకీ జట్టు స్కిప్పర్ మన్‌ప్రీత్ సింగ్, మహిళల తరపున బాక్సర్ మేరికోమ్ భారత అథ్లెట్లను ముందుండి నడిపించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జపాన్ చక్రవర్తి నరుహిటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్, యూఎస్ ప్రథమ మహిళ జిల్ బైడెన్ హాజరయ్యారు.

# ఎన్డీఏ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించాలి






విశాఖపట్నం : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తో సహా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు)ఇచ్చిన పిలుపు మరియు తేది 16.07.2021 నాటి ఉమ్మడి తీర్మానం ప్రకారం, శుక్రవారం ఒక రోజు నిరసన దినం ను పాటించాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. రక్షణ కార్మికుల కష్టపడి సంపాదించిన హక్కులను కాపాడటానికి క్రూరమైన ఎసన్షియల్ డిఫెన్స్ సర్వీస్ ఆర్డినెన్స్ -21 ను తక్షనమే ఉపసంహరించాలని పబ్లిక్ రంగ సంస్థలు డిఫెన్స్ ప్రొడక్షన్ సెక్టార్ మరియు ఆర్డినెన్స్ ఫేక్టరీస్ యొక్క ప్రైవేటీకరణను నిలుపదల చేయాలని, ఇండియన్ నేషనల్ డిఫెన్సు వర్కర్లు కి అనుబంధ యూనియన్, శుక్రవారం నిరసన దినం ని విజయనగర్ గేట్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం నావల్ డాక్ యార్డ్, విశాఖపట్నం అసిస్టెంట్ సెక్రటరీ పారుపూడి రవి ఆద్వర్యంలోనే ఎన్డీఏ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిం చారు. మరియు ఎసెన్షియల్ డిఫెన్స్ సర్వీస్ ఆర్డినెన్స్ -2021 (2021) ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మరియు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ప్రైవేటీకరణను వలన 76000 మంది కార్మికులు, జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కె.రాంబాబు (అధ్యక్షుడు) ఎస్.వి.రమణ (జాయింట్ సెక్రటరీ). ఐ.వి శంకర్ రావు, (కోశాధికారి) ఇతర ఆర్గనైజింగ్ సెక్రటరీలు మరియు పెద్ద సంఖ్యలో కేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కోసం రాజీనామాలకు సిద్ధం



అమరావతి: విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం తెదేపా నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా రాజీనామాకు సిద్ధమని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కమిటీ నేతలకు శుక్రవారం చంద్రబాబు లేఖ రాశారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో 1960లో తెలుగు ప్రజలు విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీకి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

“ఎన్నో ఆటంకాలు దాటి 1992లో స్టీల్ ప్లాంట్‌ను దేశానికి అంకితం చేస్తే.. 2000 సంవత్సరంలో నాటి వాజ్‌పేయీ ప్రభుత్వం ఈ ప్లాంటును రూ.4వేల కోట్లకు ప్రైవేటీకరించేందుకు సిద్ధపడింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నేను వ్యక్తిగతంగా అభ్యర్థించడం, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో రూ.1,333 కోట్ల ప్యాకేజీ ఇచ్చింది. దీంతో విశాఖ ప్లాంట్ తిరిగి లాభాల బాట పట్టేలా చేశాం. విశాఖ ఉక్కు పరిరక్షణకు సీఎం జగన్ నేతృత్వం వహించాలి. ఉక్కు ఉద్యమాన్ని సీఎం జగన్ ముందుండి నడిపించాలి. ఐక్య పోరాటం వల్లే ఉక్కును ప్రైవేటీకరించకుండా కాపాడగలం” అని చంద్రబాబు పేర్కొన్నారు.

# గుది బండగా మారిన గ్యాస్ బండ

- ఆదాయం కోసం అడపడుచులతో కన్నీళ్లు పెట్టిస్తున్న జగన్‌రెడ్డి



విశాఖపట్నం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శుక్రవారం విశాఖపట్నంపార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గనగల్ల సత్యవతి టీడీపీ కార్యాలయంనందు నిరసన కార్యక్రమం పెరిగిన గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలపై విశాఖపార్లమెంట్ తెలుగు మహిళ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు అయినటువంటి గ్యాస్ ధరలు పెంచటం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటం కరెంట్ చార్జీలు, నూనె పప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు రాష్ట్ర ప్రభుత్వం అదుపు చేయటంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ మహిళా కంటనీరు రాకూడదని ప్రతి ఒక్కరికి గ్యాస్ అందుబాటు ధరలో తీసుకొచ్చారు. ఇప్పుడైతే ఈ తుగ్లక్ ముఖ్యమంత్రి మళ్లీ గ్యాస్ ధరలు పెంచి మహిళల కంట నీరు తెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడపడుచులకు పొగ లేని వంటిళ్లు సమకూర్చడమే ధ్యేయంగా ఐదేళ్ల క్రితం గౌ. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శ్రమించారు. ఆ దిశగా విజయం సాధించారని గుర్తు చేశారు. 2017 నాటికి ఇంకా కిరోసిన్, కట్టెల పొయ్యిలు వినియోగిస్తున్న 24లక్షల కుటుంబాలకు రూ.350 కోట్ల వ్యయంతో గ్యాస్ కనెక్షన్లు ఇప్పించి పొగ రహిత రాష్ట్రం కోసం తాపత్రయపడ్డారని అన్నారు. పొగ రహిత రాష్ట్రంగా రికార్డులు సృష్టించిన రాష్ట్రాన్ని.. నేనున్నా అంటూ అధికారంలోకి వచ్చిన.. రివర్స్టెండరింగ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏపీలోని వంటిళ్లన్నీ పొగతో నిండేలా తయారు చేశారని ఎద్దేవా చేశారు. అన్నొస్తాడు.. అన్నీ మార్చేస్తాడు అన్న మాటను తు.చ. తప్పకుండా జగన్ మోహన్ రెడ్డి అమలు చేసి.. అప్పటి వరకు ఉన్న పరిస్థితుల్ని మార్చేసి.. ప్రజల్ని తిరిగి కట్టెల పొయ్యి వైపు అడుగులేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కిరోసిన్ రహిత, పొగ రహిత రాష్ట్రంగా 2017లోనే గుర్తింపు పొందిన రాష్ట్రాన్ని రివర్స్ టెండరింగ్ విధానంలో మళ్లీ కిరోసిన్, కట్టెల వినియోగం వైపు పరుగులు తీయిస్తున్నారు. కరోనా కారణంగా రాష్ట్ర ఆదాయం పడిపోయిందని, అందువలన నేచురల్ గ్యాస్ పై 14.5 శాతంగా ఉన్న వ్యాట్ ను 24.5 శాతానికి పెంచి ఏటా సగటున రూ.300 కోట్ల భారం మోపుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 1,747 కేసులు.. 14 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 65,920 పరీక్షలు నిర్వహించగా.. 1,747 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 19,50,339 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది చనిపోవడంతో మృతుల సంఖ్య 13,223కి చేరింది. 24 గంటల వ్యవధిలో 2,365 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 19,14,177కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 22,939 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,39,75,283 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.

# పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

## పెట్రో, కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావుకు ఆశీస్సులు అందజేసిన ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు



సీతమ్మధార : పార్టీపై విశ్వాసంతో, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లవేళలా గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ గా నియమితులైన చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు నివాసానికి శుక్రవారం మర్యాదపూర్వకంగా వెళ్లి చైర్ పర్సన్ లక్ష్మీ వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు. అనంతరం విప్ బూడి ముత్యాలనాయుడుకు చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు దంపతులు ఘనంగా సన్మానించారు.

అనంతరం ప్రభుత్వ విప్ బూడి ముత్యాల మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి వైయస్ రాజశేఖర్రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు ను గుర్తించి ప్రతిష్టాత్మకమైన పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ గా నియమించడం అభినందనీయమన్నారు. ముందు ముందు కూడా సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పెట్రో, కెమికల్ కారిడార్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద, వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి కరణం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడుని విశాఖపట్నంలో పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా లీగల్ సెల్ ప్రతినిధి కరణం కృష్ణ, చిత్రంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు ఉన్నారు.



విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ గా నియమితులైన చొక్కాకుల లక్ష్మీవెంకటరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సినీ నటుడు జోగి నాయుడు.



విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ గా నియమితులైన చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు ను సీతమ్మధార స్వగృహంలో జీవీఎంసీ 41వ వార్డు కోఆప్షన్ సభ్యురాలు యాండ్రపు పాతిమా రాణి , నిఖిలేష్ రాజకుమార్ కలిసి దుశ్శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# దుర్గమ్మకు ఆషాడం సారె అందజేత



విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆషాడ మాసం మరియు శాకాంబరి ఉత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలు చక్కా వెంకట నాగ వరలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ మాస సారెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ,అటవీ, పర్యావరణ మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని సచీదేవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను చేతుల మీదగా అమ్మవారికి అందజేయడం జరిగింది.

అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చక్కా వెంకట నాగ వరలక్ష్మీ కుటుంబసభ్యులు చక్కా ప్రసాద్,చక్కా సూర్యప్రకాష్ గుప్తా(నాని) తదితరులు పాల్గొన్నారు.



విశాఖ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల ని మర్యాదపూర్వకంగా కలిసిన సినీనటుడు వైఎస్సార్సీపీ నాయకుడు జోగి నాయుడు శాలువాతోపుష్పగుచ్ఛం అందజేశారు.

# భూగర్భ డ్రైనేజీ గోతులను పూరించండి

**- జీవీఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**




విశాఖపట్నం :- భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గోతులను పూడ్చాలని మహా విశాఖపట్నం నగర పాలక సం స్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ఆరవ జోన్ 74వ వార్డులోని దల్లివానిపాలెం, దయాళ్ నగర్ లోవ పరిసర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, వార్డ్ కార్పొరేటర్ వంశీరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాలువల్లో చెత్త, మట్టి అధికంగా ఉందని వెంటనే కాలువలను శుభ్రం చేసి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ దల్లివాని పాలెంలోని కాలువలపై శ్లాబులు పగిలిపోయా యని, వెంటనే వాటిని మార్చాలని, వార్డులో పందులు సంచారం అధికంగా ఉందని, వెంటనే వాటిని నిర్మూలించాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. దల్లివానిపాలెం పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని, తాగునీటి సౌకర్యం లేదని, పాల వ్యాపారస్తులు రోడ్లపై పశు వులను కట్టడంవల్ల పాదచారులు, ఉద్యోగస్తులకు చాలా అసౌకర్యంగా ఉందని, భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గోతులు సరిగా పూడ్చడం లేదని, దయాళ్ నగర్ లోవలో రోడ్లు, కాలువలు, వీధిదీపాలు నూతనంగా నిర్మించాలని, కార్పొరేటర్ తెలపగా మేయర్, కమిషనర్ స్పందిస్తూ, వార్డులోని అన్ని వీధి దీపాలు వారం రోజుల్లో వెలగాలని, కార్యనిర్వాహక ఇంజనీర్(ఎలక్ట్రికల్) వారిని ఆదేశించారు. పాల వ్యాపారస్తులు పశువులను వారి వారి స్థలాలలో కట్టుకోవాలని, రోడ్ పై కట్టకుండా చూడాలని లేని యెడల వారివద్ద నుండి అపరాధ రుసుము వసూలు చేయాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. కార్పొరేటర్ అడిగిన మౌళిక సదుపాయాలు అన్ని వార్డు అభివృద్ధి పథకంలో పొందుపరచి అంచనాలు వేయబడినవని, ఏమైనా మౌళిక సదుపాయాలు కావలసి వస్తే, వార్డు అభివృద్ధి ప్లాన్ లో చేర్చాలని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జోనల్ కమిషనర్ శ్రీధర్, పర్యవేక్షక ఇంజనీర్ గణేష్ బాబు, కార్యనిర్వాహక ఇంజినీర్లు వెంకట్రావు, ప్రసాద్ బాబు, శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ లక్ష్మోజి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 27 క్రిమి సంహారక మందులపై నిషేధం

**రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ : మనుషులు, జంతువులకు హానికరంగా పరిగణిస్తున్న 27 క్రిమి సంహారక మందుల తయారీ, వినియోగంపై నిషేధం విధించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.వి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ డాక్టర్ అనుపమ్ వర్మ నేతృత్వంలోని నిపుణుల సంఘం 66 కీటక నాశక మందులు కలిగించే దుష్ప్రభా వాలను సమీక్షించిన అనంతరం 12 క్రిమి సంహారక మందులను పూర్తిగా నిషేధించింది. మరో 6 క్రిమిసంహారక మందులను క్రమంగా వినియోగం నుంచి తొలగించిందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 46 క్రిమిసంహారక మందులను నిషేధించడమో లేదా వినియోగం నుంచి తొలగించడమే చేసింది. 4 క్రిమిసంహారక మందుల ఫార్ములేషన్స్ను దిగుమతి, తయారీ, విక్రయాల నుంచి నిషేధించింది. నిషేధించిన 5 క్రిమిసంహారక మందులను కేవలం ఎగుమతి చేయడానికి తయారీకి అనుమతించింది. మరో 8 క్రిమిసంహారక మందుల తయారీకి అనుమ తించిన రిజిస్ట్రేషన్లను రద్దు చేసినట్లు మంత్రి చెప్పారు. డీడీటీని మాత్రం ప్రజారోగ్య కార్యక్రమాల కోసం వినియోగించేందుకు అనుమతిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రిమిసంహారక మందులు విషతుల్యమే అయినప్పటికీ నిర్దేశించిన రీతిలో వాటి వినియోగం వలన పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం లేదని మంత్రి చెప్పారు. క్రిమిసంహారక మందుల భద్రత, సామర్ధ్యం వంటి అంశాలపై నిరంతరం జరిగే అధ్యయనాలు, నివేదికలు, సమాచారం ఆధారంగా నిపుణులు తరచుగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంటాయని మంత్రి చెప్పారు.

### భద్రక్-విజయనగరం రైల్వే లైన్ లేనట్లే

న్యూఢిల్లీ : భద్రక్-విజయనగరం మధ్య 2015-16 రైల్వే బడ్జెట్లో ప్రతిపాదించిన మూడో రైల్ లైన్ నిర్మాణానికి ఇంకా ఆమోదం పొందలేదని రైల్వే శాఖ మంత్రిఅశ్విని వైష్ణవ్ రాజ్యసభకు తెలిపారు. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా జవాబిస్తూ ఆ ప్రాజెక్ట్కు సంబంధించి రూపొందించిన డీపీఆర్ ప్రకారం 385 కిలోమీటర్ల దూరం నిర్మించే ఈ రైలు మార్గం నిర్మాణానికి 3823 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఇంకా ఆమోదానికి నోచుకోనందున కాలయాపన వలన ప్రాజెక్ట్ వ్యయం పెరిగే అవకాశమే లేదని చెప్పారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ఏపీ బీజేపీ నాయకులు




న్యూ ఢిల్లీ : తన యొక్క స్వయంకృషితో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ, ప్రజా క్షేత్రంలో తన యొక్క సేవా పటిమను, కార్యదక్షతను నిరంతరం నిరూపించుకుంటూ నేడు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్ రెడ్డి ని ఢిల్లీలోని వారి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించిన అనంతరం, ఇటీవలే రాష్ట్రంలోని 3 చారిత్రాత్మక ప్రదేశాలను "ఆదర్శ్ స్మారక్" ప్రదేశాలుగా గుర్తించడం పట్ల, గండికోటను అడాప్ట్-ఎ-హెరిటేజ్ పథకంలో చేర్చడం పట్ల, రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాతో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విష్ణు వర్ధన్ రెడ్డి , ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు.

# సింహగిరి పై పౌర్ణమి దర్శనాలు కు ఏర్పాట్లు పూర్తి

## కోవిడ్ నేపథ్యంలో గిరి ప్రదక్షిణ రద్దు

## ఉ॥6 నుండి మ॥ 3 గంటల వరకు దర్శనాలు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరిగే ఉత్సవాలలో ప్రత్యేకత కలిగి నటువంటి గిరిప్రదక్షిణ ఉత్సవం గత ఏడాది మాదిరిగా కోవి డ్ నైట్ కుర్ఫ్యూ నేపథ్యంలో ఈ ఏడాది ఉత్సవం రద్దు చేశారు. కానీ స్వామి వారి చివరి విడత చందనం సమర్పణ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు అంతేకాకుడా భక్తులకు స్వామి వారి దర్శనం ఉదయం 6 గం ల నుండి మధ్యాహ్నం 3 వరకు లభించనుంది. భక్తులు దర్శనానికి భారీ ఎత్తున వస్తారనే అంచనాలు నేపథ్యంలో దేవస్థానం అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు భక్తులకు క్యూ లైన్లు ప్రసాదాలు ట్రాన్స్పోర్ట్ ఏర్పాట్లు ను ఈ ఓ సూర్యకళ పర్యవేక్షణలో సిద్ధం చేశారు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పౌర్ణమి ప్రదిక్షణాలకు భక్తులకు అనుమతి లేదని భక్తులు కోవి డ్ నిబంధనలు మాస్క్ ధరిస్తూ దూరం పాటిస్తూ దర్శనం చేసుకోవాలని పౌర్ణమి పురస్కరించుకుని శనివారం నాడు ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com